# సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరం



సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేస్తున్న వజ్రేష్‌యాదవ్

**బోడుప్పల్:** సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరం లాంటిదని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని ఎస్ఎఫ్‌సీనగర్‌కు చెందిన సాయికుమార్, ఘట్‌కేసర్ బాలాజీనగర్‌కు చెందిన రాజేందర్‌రెడ్డి, గుండ్ల పోచంపల్లికి చెందిన రాజేశ్వరి, బోడుప్పల్ బృందావన్ కాలనీకి చెందిన సమద్, దమ్మాయిగూడ మున్సిపాలిటీకి చెందిన అమూల్య, మూడు చింతలపల్లికి చెందిన మల్లేష్, మృతిచెందిన రాఘవరెడ్డి సహా ఒక్కొక్కరికి రూ.60 వేల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి అని, వారి సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి విశ్వంగుప్తా, 19వ డివిజన్ ఇన్‌చార్జి బొమ్మక్ శ్రీనివాస్, నాయకులు పడతం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సమగ్ర సర్వే



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఇంట్లో వివరాలు నమోదు చేసుకుంటున్న అధికారులు

**కాప్రా:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే కాప్రా సర్కిల్‌లో కొనసాగుతోంది. ఈనెల 6న ప్రారంభమైన సర్వే మొదటి రెండు రోజులు ఇంటింటికి స్టిక్కరింగ్ చేశారు. తర్వాత సర్వే ఫార్మట్ ప్రకారం ఇంటింటికి వెళ్లి కుటుంబ వివరాలు తెలుసుకుంటూ.. నమోదు చేసుకుంటున్నారు. దీనిలో భాగంగా సైనిక్‌పురిలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇంటికి వెళ్లిన సర్వే అధికారులు వివరాలు నమోదు చేసుకున్నారు. కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్, సర్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**అల్వాల్:** అల్వాల్ డివిజన్ ఆదర్శ్‌నగర్ సెయింట్ జేవియర్స్ స్కూల్ వద్ద జరుగుతున్న బాక్స్ డ్రైనేజీ నిర్మాణ పనులను మంగళవారం కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాక్స్ డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి. త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె కాంట్రాక్టర్‌కు సూచించారు. ఏఈ అభిషేక్, రామారావు, ప్రేమ్, సాజిద్, సర్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి

# మహిళా పోలీస్‌స్టేషన్‌కు.. దిక్కెవరు ?

● ఇన్‌స్పెక్టర్ లేక ఇబ్బంది పడుతున్న బాధితులు ● వ్యక్తిగత విషయాలు వెల్లడించలేని పరిస్థితి




ఉప్పల్ మహిళా పోలీస్ స్టేషన్ (ఫైల్)

**ఉప్పల్:** మహిళల రక్షణ కోసం కీలకంగా వ్యవహరించే మహిళా పోలీస్‌స్టేషన్‌లో మహిళా ఇన్‌స్పెక్టర్ కరువైంది. పుట్టెడు దుఃఖంతో ఠాణాకు వస్తే తమ వ్యక్తిగత సమస్యలను చెప్పుకుందామంటే మహిళా అధికారిని లేకపోవడంతో స్టేషన్‌కు వచ్చిన మహిళలు అవస్థలు పడుతున్నారు. తమ సమస్యలను పురుషులకు ఎలా చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**గృహహింసపై ప్రత్యేకంగా..**

గృహహింసను అరికట్టేలా మహిళలకు అండగా ఉండేలా మహిళల కోసం ప్రత్యేక పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేస్తే మహిళా అధికారిని నియమించడంలో అధికారులు తాత్సారం చేయడంపై ఫిర్యాదుదారులు, బాధితులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్‌తోనే..**

గత కొద్దికాలం నామమాత్రంగా ఇన్‌స్పెక్టర్‌ను నియమించినా ఫలితం లేకపోవడంతో అతడిని కూడా బదిలీ చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు గత 4 నెలల నుంచి ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్‌తోనే నెట్టుకొస్తున్నారు.

**11 స్టేషన్లలో ఒక మహిళా పోలీస్‌స్టేషన్..**

మల్కాజిగిరి డివిజన్ పరిధిలో 11 పోలీస్‌స్టేషన్ల పరిధిని కలిపి ఒకే ఒక మహిళా పోలీస్‌స్టేషన్‌ను ఉప్పల్‌లో ఏర్పాటు చేశారు. వీటికి ఉప్పల్ కుషాయిగూడ, ఘట్‌కేసర్ పరిధిలో మూడు ప్రాంతాల్లో కౌన్సెలింగ్ కేంద్రాలు ఉన్నాయి. బాధిత మహిళ మొదటగా తన ఫిర్యాదును ఉప్పల్ మహిళా పోలీస్‌స్టేషన్‌లో అందజేస్తుంది . ఆ తరువాత ఆయా పరిధిలోని కౌన్సెలింగ్ కేంద్రాల్లో దంపతులిద్దరిని కౌన్సెలింగ్ చేస్తారు. మూడు దఫాలుగా కౌన్సెలింగ్ అనంతరం ఇద్దరిలో మార్పు వస్తే సరే.. లేదంటే బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేస్తారు.

**మున్నాళ్ల ముచ్చటే..**

మల్కాజిగిరి డివిజన్ పరిధిలో 21 జూన్ 2023లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఉప్పల్ మహిళా పోలీస్‌స్టేషన్ నేడు మహిళా ఎస్‌హెచ్‌వో లేకుండానే నెట్టుకొస్తున్నారు. ప్రారంభంలో ఆగ మేఘాల మీద సరూర్‌నగర్‌లో మహిళా ఠాణా నుంచి ఇన్‌స్పెక్టర్ మంజులను ఉప్పల్ ఠాణాకు మహిళా అధికారిగా నియమించారు. దాదాపు ఏడాదిపాటుగా పనిచేసిన మహిళా ఇన్‌స్పెక్టర్‌ను బదిలీ చేశారు.

**రోజుకు 15 ఫిర్యాదులు..**

ప్రతిరోజు ఉప్పల్ ఠాణాకు 10 నుంచి 15 వరకు ఫిర్యాదులు అందుతున్నాయి. నెల లోపల దాదాపుగా 300 నుంచి 450 వరకు ఫిర్యాదులు అందే స్టేషన్‌లో బాధిత మహిళ అంతర్గత విషయాలు చెప్పుకోవడానికి వీలు లేకుండా ఉందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇన్‌చార్జిగా మగ ఇన్‌స్పెక్టర్ ఉన్న వారితో సమస్యలను బాహాటంగా చెప్పుకోలేక పోతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి మహిళా ఠాణాకు పూర్తి స్థాయిలో మహిళా అధికారిని నియమించాలని వేడుకుంటున్నారు.

## జాతీయస్థాయిలో విద్యార్థుల ప్రతిభ



ట్రోఫీలతో విద్యార్థులు

**ఉప్పల్:** విజయవాడలో నిర్వహించిన జాతీయస్థాయి క్రీడా పోటీల్లో ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. నవంబర్ 9 నుంచి 11వ తేదీ వరకు దేశవ్యాప్తంగా వివిధ పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో చాంపియన్లుగా నిలిచారని పాఠశాల యాజమాన్యం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జోసఫ్ పసల ఆధ్వర్యంలో పూర్తిగా క్రీడల్లో శిక్షణ పొందిన విద్యార్థులు ఇంతటి ఘనత సాధించినట్లు తెలిపారు. జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం , యాజమాన్యం అభినందించింది.

## కార్పొరేటర్ పర్యటన



మల్లికార్జుననగర్‌లో స్థానికులతో కార్పొరేటర్ గీతాప్రవీణ్

**ఉప్పల్:** చిలుకానగర్ డివిజన్ మల్లికార్జుననగర్ కాలనీలో స్థానిక కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్‌ముదిరాజ్ పర్యటించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధి నెంబర్ 4,5,6,7లో సీసీరోడ్డు, పెద్దమ్మ దేవాలయం ప్రహరీ తదితర సమస్యలను కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ ఎమ్మెల్యే సహకారంతో నిధుల మంజూరుకు కృషి చేస్తాని హామీ ఇచ్చారు. డీఈ వినీల్‌కుమార్‌గౌడ్, ఏఈ వినీత్‌రావు, జలమండలి ఏఈ, మల్లికార్జుననగర్ అధ్యక్షుడు అశోక్‌చారి, ఎదుల కొండల్‌రెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీహాల్ నిర్మాణానికి సహకరించండి

**కుషాయిగూడ:** కాలనీ అవసరాల కోసం కాలనీలో కమ్యూనిటీహాల్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ మంగళవారం సోనియాగాంధీనగర్ ఫేజ్–1 కాలనీవాసులు కార్పొరేటర్ బొంతు శ్రీదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీలో చిన్న చిన్న కార్యక్రమాలు చేసుకోవడానికి అనువైన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. కమ్యూనిటీహాల్ నిర్మాణం చేస్తే కాలనీ అవసరాలను తీర్చినట్లవుతుందన్నారు. తరచూ తలెత్తే విద్యుత్ సమస్యలతో పడుతున్న ఇబ్బందులను వివరించారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలకు పరిష్కారం లభించేలా చూస్తానని కార్పొరేటర్ వారికి హామీ ఇచ్చారు. మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు బిక్షపతి, గోపాల్, శ్రీనివాస్‌రెడ్డి, రాములు, రాజు, బాలనరసింహ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**ఆహ్వానం..**

డిసెంబరు 3న నిర్వహించ తలపెట్టిన దివ్యాంగుల దినోత్సవానికి హాజరు కావాలని కోరుతూ మంగళవారం కాప్రా వికలాంగుల సమాఖ్య ప్రతినిధులు చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవికి ఆహ్వానపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం లభించేలా చూస్తానన్నారు.

## బస్తీ దవాఖాన పనులు పునరుద్ధరించాలి



వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

**మల్కాజిగిరి:** ఓల్డ్ మల్కాజిగిరి రామాలయం వద్ద ఉన్న కమ్యూనిటీహాల్‌లో బస్తీ దవాఖాన ఏర్పాటు పనులను పునరుద్ధరించాలని కార్పొరేటర్ శ్రవణ్ జీహెచ్ఎంసీ హెల్త్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ పంకజకు వినతిపత్రం అందజేశారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండటానికి కేంద్ర ప్రభుత్వం వైద్యానికి ప్రాముఖ్యత నిస్తూ.. నిధులు మంజూరు చేస్తోందన్నారు. బస్తీలో మెరుగైన సేవలందిస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, బస్తీ దవాఖాన త్వరితగతిన ఏర్పాటు చేయాలని కోరానన్నారు.

## జర్నలిస్టులకు అండగా ఉంటాం



పరామర్శించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

**మల్కాజిగిరి:** జర్నలిస్టులకు అండగా ఉంటానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి అరుంధతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టు లక్ష్మారెడ్డిని ఆయన పరామర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు మెరుగైన సేవలను ఉచితంగా పొందవచ్చన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులకు నిత్యం అందుబాటులో ఉండే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ముందుంటానన్నారు.లక్ష్మారెడ్డికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించామన్నారు.

# ముంపు సమస్య పరిష్కారానికి కృషి



మ్యాన్‌హోల్స్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

**మల్లాపూర్:** చిన్న వర్షానికి ముంపునకు గురవుతున్న సాయినగర్, రాఘవేంద్రనగర్ కాంక్రీట్ ప్లాజా అపార్ట్‌మెంట్ సమస్యకు త్వరలోనే పరిష్కరిస్తాని నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అన్నారు. మంగళవారం నాచారంలోని ముంపు ప్రాంతాల్లో ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. ఎగువప్రాంతాల నుంచి వస్తున్న పైపులైన్‌ను రైతుబజార్ వద్ద కాకుండా నాలా లోపల ఉన్న ట్రంక్ లైన్‌లోకి వెళ్లే ఏర్పాటు చేయాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు. డీఈ బాలకృష్ణ, ఏఈ కీర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక దీపోత్సవం



హెచ్ఎంటీ కాలనీలో దీపాలతో మహిళలు

**అల్వాల్:** అల్వాల్ హెచ్ఎంటీ కాలనీలో బతుకమ్మ పార్కులో మంగళవారం శివపార్వతుల కల్యాణం, కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక మహిళలు శివపార్వతుల కల్యాణం అనంతరం కార్తీక దీపాలతో పండుగ వాతావరణం నెలకొల్పారు. కాలనీ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నివాళి



**మల్లాపూర్:** నాచారం డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ యువనాయకుడు తిరుమల్‌రావు మృతి చెందిన విషయం విధితమే. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ పాల్గొన్నారు.

# మహిళల భద్రతపై అవగాహన




కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, షీటీమ్స్ బృందం

**కాప్రా:** కుషాయిగూడ డివిజన్ షీ టీమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం విజయ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు, మహిళల భద్రత, షీటీమ్స్ పనితీరుపై కుషాయిగూడ డివిజన్ షీటీమ్స్ ఇంచార్జ్ శ్రీనివాస్ వివరించారు. సాంకేతికతతో పాటు మోసాలు కూడా కొత్త రూపాన్ని సంతరించుకుని సైబర్‌నేరాలు బాగా పెరిగిపోయాయని తెలిపారు. సైబర్ నేరాలపై సరైన అవగాహన లేక చాలా మంది బాధితులుగా మారుతున్నారన్నారు. నెట్టింట అందుబాటులోకి వచ్చిన వేలకొద్ది యాప్స్‌తో లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందని తెలిపారు. ఆన్‌లైన్‌లో పాఠాలు వింటున్న సమయంలో విద్యార్థులను టార్గెట్‌గా చేసుకుని సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు, సైబర్ నేరగాళ్లపై ఎలా ఫిర్యాదు చేయాలనేది వివరించారు. హెడ్‌కానిస్టేబుల్ భాగ్యలక్ష్మి, స్కూల్ కరస్పాండెంట్ రాజేశ్వర్‌రావు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీచర్స్ కాలనీ అధ్యక్షుడిగా తిరుమల కృష్ణ




**కుషాయిగూడ:** చర్లపల్లి డివిజన్, సర్వేపల్లి రాధాకృష్ణ టీచర్స్ కాలనీ అధ్యక్షుడిగా కాలనీకి చెందిన తిరుమలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన కాలనీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో కాలనీ అవసరాలు తీర్చడంతో పాటు అభివృద్ధి పథంలో నిలిపేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు.

## నేడు ద్విచక్రవాహనాల వేలం

**ఉప్పల్:** ఉప్పల్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ అయిన మూడు ద్విచక్ర వాహనాలను వేలం వేయనున్నట్లు ఉప్పల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఓంకార్ మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వేలంపాట ఈనెల 13న ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ మండడి సురేందర్‌రెడ్డి కాలనీ, నారాపల్లి పోచారం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 8712658738 సంప్రదించాలని కోరారు.

## సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అదృశ్యం



విక్రమ్

**కుషాయిగూడ:** ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అదృశ్యమైన ఘటన మంగళవారం కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. చక్రిపురం, హైటెన్షన్ లేన్‌లో ఉండే విక్రమ్ (24) గచ్చిబౌలిలోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈనెల 11న సాయంత్రం బైక్‌పై వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ కోసం కుటుంబసభ్యులు వెతికినా దొరకలేదు. పోలీసులు అతడి సోదరి స్మిత మోహతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**గౌతంనగర్:** విద్యుత్ ఫీడర్ల మరమ్మత్తుల కారణంగా బుధవారం గౌతంనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ అధికారులు తెలిపారు. 11కేవీ ఎంకేనగర్ ఫీడర్ పరిధిలో బుధవారం మల్లిఖార్జుననగర్, గౌతంనగర్‌లలో విద్యుత్ సరఫరా ఉండదని, 11కేవీ భవానీనగర్ ఫీడర్ పరిధిలో భవానీనగర్, గౌతంనగర్ పార్ట్, మధుసూదననగర్, సంతోష్‌రెడ్డినగర్, సాయినగర్‌లలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

◆ మచ్చబొల్లారం సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ ఏఆర్‌కే హోమ్స్ ఫీడర్ పరిధిలో బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఏఆర్‌కే హోమ్స్, రుక్మిణి ఎన్‌క్లేవ్, సుందరమ్మ కాలనీ, శాంతినికేతన్ ఎన్‌క్లేవ్, రైల్వే కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

**బోడుప్పల్:** విద్యుత్ మరమ్మతుల కారణంగా చెంగిచర్లలోని పలు కాలనీల్లో బుధవారం విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ హరినాథ్ ఓ ప్రకటనలో వెల్లడించారు. 11కేవీ మై విలాస్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓల్డ్ విలేజ్, టీఎస్ ఫుడ్స్ కాలనీ, కాకతీయకాలనీ, జయశ్రీ కాలనీ, యాదయ్యనగర్, ధర్మక్షేత్రనగర్, చిన్న క్రాంతి కాలనీ, కమలానగర్, అరవింద ఎన్‌క్లేవ్, రామకృష్ణనగర్, మై విలాస్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

**మల్కాజిగిరి:** ఆనంద్‌బాగ్ సబ్‌స్టేషన్ 11 కేవీ కృపానంద్ అపార్ట్‌మెంట్స్ ఫీడర్ పరిధిలో బుధవారం మరమ్మతుల కారణంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఏడీఆర్ ఆస్పత్రి ఏరియా, కృపానంద్ అపార్ట్‌మెంట్స్, వెస్ట్ ఆనంద్‌బాగ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

**మల్లాపూర్:** 33/11 కేవీ మల్లాపూర్ నోమా సబ్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మీనర్సింహా ఫీడర్ పరిధిలో విద్యుత్ ఫీడర్ల మరమ్మత్తుల కారణంగా బుధవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు మల్లాపూర్ విద్యుత్ ఏఈ నాగరాజు తెలిపారు. బీరప్పగడ్డ, లక్ష్మీనర్సింహానగర్ కాలనీ, తదితర కాలనీల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

**ఉప్పల్:** హబ్సిగూడ 11 కేవీ గ్రీన్‌హిల్స్ కాలనీ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా బుధవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు గ్రీన్‌హిల్స్ కాలనీ, వీవీనగర్, బృందావన్ కాలనీ, స్నేహనగర్ కాలనీ, వసంత విహార్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ గణేష్ ప్రకటించారు.

ఉప్పల్ పరిధిలో 11 కేవీ వేంకటేశ్వర టెంపుల్ ఫీడర్ పరిధిలో బుధవారం 11 గంటల నుంచి 4.30 గంటల వరకు పద్మావతి కాలనీ, శ్రీనగర్ కాలనీ, సెవన్ హిల్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ నిఖిల్ తెలిపారు.

**కాప్రా:** విద్యుత్ మరమ్మతుల కారణంగా సైనిక్‌పురి సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం పలు కాలనీలకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ సత్యనారాయణ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు శ్రీనివాస్‌నగర్, ప్రశాంత్‌నగర్, అరుల్ కాలనీ, నయాక్రాంతినగర్, బృందావన్ కాలనీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.


## కులగణన సర్వేపై ఆరా



అల్వాల్ సర్కిల్ డీసీతో కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్

**అల్వాల్:** మచ్చబొల్లారం డివిజన్ పరిధిలో మంగళవారం కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్, అల్వాల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పర్యటించారు. పలు కాలనీల్లో జరుగుతున్న కులగణన సర్వేపై ఆరా తీశారు. హనుమాన్ టెకిడి ప్రాంతంలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. ఏఈ రవళి, అఫ్రోజ్, బొబ్బిలి సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, భగీరథ, శ్రీశైలం యాదవ్, దేవేందర్, వెంకటేష్, వెంకటేష్‌గౌడ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# చిన్నారులకు డ్రాయింగ్ పోటీలు



లిల్లీ మోడల్ స్కూల్‌లో డ్రాయింగ్ వేస్తున్న విద్యార్థులు

**గౌతంనగర్:** గౌతంనగర్ డివిజన్ జ్యోతినగర్‌లోని లిల్లీ మోడల్ స్కూల్‌లో లయన్స్‌క్లబ్, మల్కాజిగిరి ఒలంపిక్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ క్లెం కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఈ డ్రాయింగ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. విజేతలను జాతీయ, అంతర్జాతీయ పోటీలకు పంపిస్తామన్నారు. లయన్ సుజాత, శేఖర్‌రెడ్డి, సయ్యద్ అహ్మద్, హన్మంత్‌రావు, రవి, సుదర్శన్, లీల పాల్గొన్నారు.

## అధికారులపై దాడులు సరికాదు

**సాక్షి,సిటీబ్యూరో:** వికారాబాద్ జిల్లాలోని దుద్యాల మండలం లగిచర్ల గ్రామంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ఇతర అధికారులపై జరిగిన దాడిని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం(టీజీఓ) జిల్లా అధ్యక్షుడు వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి కురుమూర్తి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల్లో పని చేసే అధికారులు, ఉద్యోగులు వికారాబాద్ కలెక్టర్‌పై దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. టీజీవో పిలుపు మేరకు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా అధికారులు, ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్ కుమార్ తెలిపారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్‌కు టీజీఓ జిల్లా నాయకులు వినతి పత్రం సమర్పించారు.

## అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



నృత్య ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఆచార్య డా. సేతురామ్

**ఉప్పల్:** తెలంగాణ తొలి కూచిపూడి నాట్య కులపతి భాగవతుల రామకోటయ్య శత జయంతి సందర్భంగా లాస్యంగా కూచిపూడి స్కూల్ విద్యార్థులచే ఉప్పల్ మినీ శిల్పారామంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. నృత్య పాఠశాల 8వ వార్షికోత్సవం సందర్భంగా ఆ సంస్థ డైరెక్టర్ నాట్యగురువు రోహిణి కందాల వేడుకలను ప్రారంభించారు. రాజశ్రీ శబ్దం, తాండవ నృత్యకారి వంటి ఎన్నో సాంప్రదాయ అంశాలను విద్యార్థులు ప్రదర్శించి మెప్పించారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య డా. సేతురామ్ ముఖ్యఅతిథిగా హాజరై కళాకారులు, విద్యార్థులను అభినందించి జ్ఞాపికలను అందజేశారు.

# నిధులు మంజూరు చేయండి



జలమండలి ఎండీ అశోక్‌రెడ్డితో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

**మౌలాలి:** ఖైరతాబాద్‌లోని హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ కార్యాలయంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డితో కలిసి వాజ్‌పాయ్‌నగర్ సెక్షన్, డిఫెన్స్ కాలనీ సెక్షన్‌లోని భూగర్భ డ్రైనేజీ పైపులైన్ల కోసం నిధులు మంజూరు చేయాలని వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన విడతల వారీగా బడ్జెట్‌కు నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారన్నారు.